# ప్రియదాస్యం

కె. రామారావు


'సౌగంధీ' అన్న భర్త కేకకి ఉలిక్కిపడి కనులు తెరచింది సౌగంధి. అలసటగా కనులు నులుముకుంటూ బెడ్‌రూములోనుంచి మెయిన్ హాల్లోకి అడుగుపెట్టింది. ఎదురుగా ఉగ్రరూపంలో నున్న భర్త కనిపించాడు. మౌనంగా భర్తవైపు ఏమిటన్నట్టు చూసింది. అలా మౌనాన్నే సమాధానంగా ఇచ్చిన భార్యను తట్టుకోలేకపోయిన దామోదరం ఎన్నిసార్లు పిలవాలే నిన్ను, తేరగా వస్తుంది కదా అని పీకలదాకా తిని భర్త అనే ఆలోచనలేకుండా హాయిగా నిద్రపోతున్నావా అన్నాడు. దానికి కూడా సౌగంధి నుంచి మౌనమే సమాధానంగా లభించింది. ఆ మౌన సమాధానం తనని అవమాన పరిచినట్లుగా భావించిన దామోదరం విసురుగా సౌగంధి దగ్గరకు వచ్చి చేయిచేసుకున్నాడు. సౌగంధి మాత్రం భర్త దెబ్బలని భరిస్తూ అప్పుడు కూడా మౌనంగానే ఉన్నది. ఆ దెబ్బలు ఈరోజు తనకి కొత్తకాదు. అకారణంగా పిలిచి ఏదో ఒక కారణంతో తన్నటమే ధ్యేయంగా పెట్టుకున్న భర్తని ఆరు నెలల నుంచి గమనిస్తూ ఉన్నది. వివాహమైన పాతరోజులు గుర్తుకు వచ్చాయి. తమ వివాహం అయిన నెలరోజులకే అద్దె ఇంట్లో కాపురం పెట్టారు. ప్రతిరోజు భర్త ఆఫీసునుంచి మధ్యాహ్నం ఇంటికి వచ్చి భోజనం చేసి వెళ్లేవాడు. ఒకరోజు తను తలుపులు వేసుకొని మెయిన్ హాల్లో కూరగాయలు తరుక్కుంటూ ఉన్నది. అప్పుడు ఎవరో తలుపు కన్నంలోంచి లోపలికి చూస్తూ కనిపించారు. ఎవరో దొంగనుకొని ఆవేశంగా వెళ్లి తలుపులు తెరిచింది. ఎదురుగా భర్త. ఆవాక్కయి అలాగే చూస్తూ నిలబడింది. ఆయన మాత్రం తనని ప్రక్కకి నెట్టి లోపలికి



అడుగుపెట్టాడు. లోపలికి వచ్చి రావడంతోటే ఆవేశంగా "ఎంతసేపు తలుపులు కొట్టాలి. అంతలావున తలుపు శబ్దం అవుతున్నా వినిపించనంతగా ఏమి ఆలోచిస్తున్నావు?" అన్నాడు. ఆ మాటలకు తను భర్త వైపు విచిత్రంగా చూస్తూ "మీరెప్పుడు తలుపు కొట్టారండి. ఎవరో నక్కి నక్కి చూస్తూన్నారనిపించి నేనే తలుపులు తీసాను" అన్నది. ఆయన మాత్రం ఆ మాటలేమీ వినిపించుకోకుండా "ఏమే తలుపులు కొట్టిన శబ్దం అవుతున్నా వినిపించనంత పరధ్యానం నీకేంటే, ఊరకే కూర్చొని తిని ఒళ్ళు కొవ్వెక్కిందా?" అంటూ వాతలు పడేటట్టు కొట్టాడు. తనేమి చేయగలదు. ఆరోజంతా అన్నం తినకుండా అలాగే ఏడుస్తూ పడుకొంది. ఆయన మాత్రం జాలి దయ లేకుండా హోటల్లో నుంచి భోజనం తెచ్చుకొని, సుష్టుగా భోంచేసి శృంగారానికి పడకెక్కాడు. అప్పుడు తనకి భవిష్యత్తంతా అంధకారంగా తోచింది. అప్పటినుంచి ప్రతిరోజు ఏదో ఒక కారణంగా తనని కొడుతూనే ఉన్నాడు. మొదట్లో సమాధానపరచడానికి ప్రయత్నించి రాను రాను మౌనాన్ని ఆశ్రయించడం నేర్చుకున్నది.

రోజులు గడిచేకొలది దామోదరంలో శాడిజం పెరుగుతూ వస్తున్నదే కాని తగ్గటం మాత్రం జరుగలేదు. భర్తలో ఎప్పుడు మార్పొస్తుందా అని ఎదురుచూస్తూ ఉన్న సౌగంధిలోని ఓర్పు కూడా తరిగిపోసాగింది. ఒకరోజు అనుకోనివిధంగా ఆఫీసుకు వెళ్లిన వెంటనే ఇంటికి తిరిగొచ్చిన దామోదరం కాఫీ తేవడం కొంచెం ఆలస్యం అవగానే కాఫీ కప్పుని నేలకేసి కొట్టి సౌగంధిని వంచి వీపుపై గుద్దసాగాడు. చాలాసేపు ఆ దెబ్బలను ఓర్పుగా భరించిన సౌగంధి, ఎన్నిరోజులీ మానసిక వేదన అనుకొని తనని కొడుతున్న భర్తను విసురుగా ముందుకు నెట్టింది. అనుకోని పరిణామం కావడం వలన, నిలదొక్కుకోవడం చేతకాని దామోదరం క్రిందపడిపోయాడు. దానితో అతని ముక్కుపుటాలు అదిరాయి. పైకిలేస్తూనే ఉగ్రంగా సౌగంధి మీదకు దూకాడు. తాడో పేడో తేల్చుకోవాలనే నిర్ణయానికి వచ్చిన సౌగంధి కూడా వెనుకడుగు వేయకుండా అతనితో కలబడింది. ఊహించని ఆ ప్రతిఘటనకు దిమ్మెరపోయిన దామోదరం తాను ఏమీ చేయలేక దూరంగా నిలబడి సౌగంధిని ఉగ్రంగా చూడసాగాడు. సౌగంధి మాత్రం కోపంతో ఊగిపోతూ, 'ఒరేయ్ భర్తను గౌరవించే మనసున్నదాన్ని కాబట్టే ఇన్నిరోజులనుంచి నువ్వు పెడుతున్న బాధల్ని ఓపిగ్గా భరించాను. ఇక భరించే ఓపిక నాకు లేదు. నీ అనుమానంతో నువ్వే చావు. ఇక నీకు భార్యగా ఉంటూ ఈ దాస్యాన్ని భరించే ఓపిక నాకు లేదు" అని విసురుగా బెడ్‌రూమ్‌లోకి చేరుకున్నది. అక్కడ మూలనున్న సూట్‌కేస్‌ని తీసుకొని, కనిపించిన బట్టల్ని అందులోకి సర్దుకుని సూట్‌కేస్‌ని తీసుకొని దామోదరం చెంతకు వచ్చి, "ఇక మన మధ్య నున్న బంధం నేటితో తెగిపోయింది. నేను వెళ్లిన వెంటనే కాగితాలు పంపిస్తాను. విడాకులివ్వడానికి సిద్ధంగా ఉండు. అంతకు మించి ఇక నువ్వు ఎలాంటి ప్రయత్నం చేసినా నేను మనిషినే విషయం మరచిపోయి నిన్ను నిలువునా తగలబెడతాను. ఇక వస్తా. తిరిగి రావడానికి మాత్రం కాదు" అని వేగంగా బయటకు వచ్చింది. దామోదరం మాత్రం వెళుతున్న సౌగంధిని అలాగే భయంభయంగా చూస్తూ నిలబడ్డాడు. సౌగంధి మాత్రం బయటకు వచ్చిన వెంటనే ఆటో ఎక్కి బస్టాండుకు చేరుకున్నది. అక్కడ విశాఖపట్నం వెళ్ళడానికి సిద్ధంగా ఉన్న బస్‌నెక్కి సీటులో కూర్చున్నది. నాటితో ఆమెకు భర్తతో సంబంధాలు తెగిపోయాయి. నేరుగా విశాఖపట్నం చేరిన సౌగంధి అక్కడనున్న తన స్నేహితురాలి సహాయంతో అనాథాశ్రమంలో అంధులకు చదువు నేర్పడానికి టీచరుగా చేరింది. ఆవిధంగా ఆమె నేర్చుకున్న విద్య ఆమె జీవితానికి ఒక గొప్ప ఆసరాగా నిలిచింది. ఆశ్రమంలో నున్న సౌగంధికి గుడ్డితనంలో కూడా జీవించాలనే తపనతో బ్రతుకుతున్న పిల్లల్ని చూసినప్పుడు ఆమె మనస్సు బాధతో మూగబోయేది. వీరికి కళ్లు లేకపోతేనేమి ప్రేమించే మనస్సున్నది. అది ఎంతో విశాలమైనది. ఆమెకు కళ్ళుండి గుడ్డితనంతో జీవించే మనుష్యులకన్నా వారెంతో ఉన్నతంగా కనిపించారు. మెల్ల మెల్లగా ఆమె గత జ్ఞాపకాల్ని మరచిపోసాగింది. విడాకులిచ్చిన తర్వాత దామోదరం హిస్టీరియా వచ్చి పిచ్చివాడయ్యాడు.

ఒకనాటి సాయంత్రం అనాధాశ్రమంలో పిల్లలకు పాఠాలు చెబుతున్న సౌగంధిని ఒక వ్యక్తి కలిసాడు. మనిషి చూడటానికి మంచివాడేననిపించింది సౌగంధికి. అతను తన దగ్గరకు వచ్చీరావడంతోటే ఎంతో పరిచయమున్నట్లు మాటలు కలిపాడు. సౌగంధి



## మార్చుకుంటా!

*"ఈ సంవత్సరం నా పాలసీ మార్చుకుంటా" అంటోంది ఐస్.*

*"గతంలో అనవసరమైన కాంట్రవర్సీల్లో తలదూర్చి గాయపడి బాధపడేదాన్ని. ఆ విధంగా చాలా నష్టపోయాను. ఈ సంవత్సరం ఆ జోలికి వెళ్ళను" అంటోంది. మరి సల్మాన్‌ని చూడగానే పులకరింతెందుకో!*

*(అందుకే మాటలకి చేతలకి చాలా తేడా వుంటుంది)*



## రోజులు మారాయి

*"ఆడవాళ్ళు ప్రొడ్యూసర్లు డైరెక్టర్లు వెంటపడటం ఆశ్చర్యకరమైన పరిణామం. నటీ నటులైనా సాంకేతిక నిపుణులైనా తమ టాలెంట్‌ని నమ్ముకోవాలి. అలాంటి సమయంలో వచ్చిన ఆఫర్లే నిజమైన ఆఫర్లు. ఇవన్నీ గాలి ఆఫర్లు" అంటోంది మనీషా.*

*(మరి తను మంచి స్వింగ్‌లో వున్నపుడూ ఇంతేనా?)*

కూడా తెలియకుండా అతనితో మాటలలో పడిపోయింది. ఆ మాటల్లో తెలిసింది అతని పేరు శేఖర్ అని, అతను విశాఖపట్నంలోని గవర్నమెంట్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడని. మొదట నుంచి అతనికి అనాధ పిల్లలంటే ఎంతో ప్రేమ. ప్రతి సంవత్సరం అక్కడకు వచ్చి, అక్కడి పిల్లలందరికీ బట్టలు కుట్టించి వెళతాడు. సౌగంధికి అతని మీద ఎంతో గౌరవభావం ఏర్పడింది. చాలాసేపు, కులాసాగా కబుర్లు చెప్పిన శేఖరం హఠాత్తుగా ఏదో గుర్తుకువచ్చినట్టు చేతికున్న వాచీ చూసుకొని, "ఓ చాలా టైమయింది. ఎన్నో పనులున్నాయి, ఇక నేను శెలవు తీసుకుంటా సౌగంధీ" అని ఏకవచన సంభోదనతో చెప్పి అక్కడనుంచి వెళ్లిపోయాడు. సౌగంధికి మాత్రం శేఖరం తనని 'సౌగంధి' అని సంభోదించడం ఎందుకో రుచించలేదు. తను అనాధ పిల్లలకి సహాయం చేస్తున్నాడనే నెపంతో ఆ ఆలోచనల్ని తోసివేయగలిగింది. కాలగర్భంలో మరికొన్ని రోజులు గడచిపోయాయి.

ఆరోజు నిండు పౌర్ణమి. చంద్రుడు పెందలకడనే ఆకాశంలో ఉదయించాడు. ఆశ్రమానికి ముందున్న ఖాళీ స్థలంలో కుర్చీ వేసుకొని కూర్చున్న సౌగంధి చంద్రునిలోని ప్రకాశాన్ని చూస్తూ ఆనందంలో తేలియాడుతోంది. అప్పుడు సమయం రాత్రి తొమ్మిదిగంటలు. ఆ సయమంలో ఏం పని ఉన్నదో మరి ఆశ్రమంలోకి హడావుడిగా అడుగుపెట్టాడు శేఖరం. అతను సౌగంధి ప్రక్కనుంచే లోపలికి వెళుతూ తనని చూసి కూడా చూడనట్టే నటిస్తూ పిల్లల దగ్గరకు వెళ్లి వారిని పలుకరించాడు. అప్పుడు వెనుకకు తిరిగి తనవైపే కళ్లప్పగించి చూస్తున్న సౌగంధిని అప్పుడే చూసినట్టు "మీరిక్కడే ఉన్నారా" అంటూ చిరునవ్వుతో పలుకరించాడు. ఎన్నో అనుభవాల్ని చవి చూసిన సౌగంధి అతని చిరునవ్వులోని మర్మాన్ని గ్రహించింది. అయినా తనని తను అదుపులో పెట్టుకొని ప్రతిగా ఒక చిరునవ్వు నవ్వి ఊరుకున్నది. శేఖరం మాత్రం అంతటితో ఊరుకోకుండా దగ్గరకు వచ్చి మాటలు కలిపాడు. "ఏమిటి సౌగంధీ ఏవో ఆలోచనల్లో మునిగి తేలుతున్నట్టున్నావు" అని అన్నాడు.

ఎందుకో ఆ క్షణంలో శేఖరంతో సంభాషణ పొడిగించడం ఇష్టం లేని సౌగంధి "ఆకాశంలో చంద్రుడు ఇవ్వాళ ఎంతో ప్రకాశవంతంగా ఉన్నాడు. ఒకసారి పైకి చూడండి శేఖర్‌గారు" అన్నది. శేఖరం మాత్రం పట్టువదలని విక్రమార్కుడిలా "హలో సౌగంధీ మాటలు చెప్పి నన్ను ప్రక్క దోవ పట్టించొద్దు, నేను నువ్వు ఆలోచనల్లో ఉన్నావేంటి అని అడిగితే ఏవేవో చెబుతావేంటి?" అన్నాడు. సౌగంధికి మాత్రం మనసులో అతని సాహచర్యం ఇంకొక్క క్షణం కూడా భరించలేననిపిస్తున్నది. అతను మాత్రం జిడ్డులా వదలేటట్టు కనిపించడం లేదు. ఆఖరికి ఒక నిర్ణయానికి వచ్చిన సౌగంధి సౌమ్యంగా "మీరిప్పుడు ఈ ఆశ్రమానికి ఎందుకు వచ్చారా? అని ఆలోచిస్తున్నాను" అన్నది. శేఖరం చిరునవ్వుతో "నువ్వు బాధపడనంటే నిజం చెబుతాను" అన్నాడు. సౌగంధి చిరునవ్వుతో "సరే బాధపడనులెండి, నిజమే చెప్పండి" అన్నది. అప్పుడు శేఖరం అవకాశం పోతే తిరిగిరాదన్న ఆత్రంగా "నిన్ను చూడకపోతే బ్రతకలేననిపించి వచ్చాను సౌగంధి. ఇప్పటికే నేనొక నిర్ణయానికి వచ్చాను. నిన్ను తప్ప జీవితంలో మరొకరిని పెళ్లి చేసుకోకూడదని. ఇది తప్పంటావా సౌగంధి. చెప్పు. నిజంగా గుండెల

## కైకూలు

### (సుమపర్వం,కదంబపర్వం)

ఉవిద ఊర్పు తీగలో
చైత్ర వీణ మ్రోగింది
మొక్కపూల తాళాలకు గాలి తనువు ఊగింద...

పరిమళాల పైట వేసి
కుసుమించిన పసితనం
మొగ్గరేకు 'విరి'సింది...

ఎద కమ్మని ఎలమే
చిగురు పెదవి చాలు మీది
చిరునవ్వుల చిరునామా....

చుక్క పూలు చల్లుకున్న
నీలిసేల చదరమీద
ఒత్తిగిలిన నెల(త)వంపు...

చిలిపి పూల కేరింతల
రెక్కరంగులారేస్తే
సీతాకోక చిలుకలే...

పూలభాష గంధ లిపికి
ప్రతి దేశం
అనువాదపు ప్రబంధం...

తేనెటీగ కుట్టిందా
ముల్లు వుంది గొంతులో
పూవుల కది లలి వాతెర...

గాలి రెక్క మోస్తోంది
తేలికగా మనికి బరువు
పరిసరాలు గంద వడులు...


నల్లమబ్బు కదిలిందా
సురటి ఆరవేతగా
గాలికేకి కంటికి దయసేసిన కైసేతలు...

సిగ్గు మూటకట్టుకున్న
మొగ్గ ఎరుపు చెంపల్లో
మినుకు మీటు భూపాలం.

మూడు ముళ్ల గంధంతో
ఏడడుగులు నడిచేది
పాదాలా? పద్మాలా?...

మంటి గుండె మీటుతూ
మింటి వైపు కీటుతూ
పిట్టపాట జండాగా ఎగరేసెను చెట్టు...

—సౌంధ్యశ్రీ





## సంజయ్ గూటికి

సంజయ్‌గూటికి కొత్తగా ప్రవేశించింది నాడియా.

అయితే ఎందుకో సంజయ్ ఫ్రెండ్స్‌నిగాని, సంజయ్ తండ్రినిగాని చూడ్డానికి చాలా గిల్టీగా ఫీలవుతోంది.


"సంజయ్ నా ప్రాణం...నా వూపిరి" అంటూ తెగ మురిసిపోతోంది.

( ఈ వూపిరి ఎంతకాలం వుంటుందో!)

మీద చెయ్యి వేసుకొని చెప్పు" అన్నాడు. ఆ మాటలకు ఏమాత్రం తడబాటుపడని సౌగంధి అదే చిరునవ్వుతో, "అయితే ఇంతకు ముందర నాకు పెళ్ళయిన సంగతి, అతనితో సంవత్సరం కాపురం చేసిన తర్వాతనే విడాకులు తీసుకున్నట్టు, నా గురించి అన్ని విషయాలు తెలుసుకునే ఉంటారనుకుంటాను" అన్నది.

వెంటనే శేఖరం "నిజం సౌగంధి. నీకోసం ఎన్నో కష్టాలు పడ్డాను. అన్ని విషయాలు తెలుసుకొన్న తర్వాతనే తీసుకొన్న నిర్ణయం ఇది. నా దృష్టిలో మనసుకి తప్ప దేహానికి ఏమాత్రం విలువలేదు. అంతేకాకుండా నావైపు నుంచి ఎలాంటి సమస్యలు లేవు. వీటన్నిటినిబట్టి చూస్తే నీలున్నంతవరకు నీ సమాధానం అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నాను. ఏం అలా భావించడం తప్పా చెప్పు సౌగంధి" అని అన్నాడు. ఆ మాటలకు ఎలాంటి ఉద్రేకం కలగని సౌగంధి నిదానంగా తన మనసులోని భావాల్ని బయటపెట్టింది. "చూడండి శేఖరంగారు, మీరలా భావించడం తప్పని నేననను. ఎందుకంటే ఎవరి అభిప్రాయాలు వారివి. ఎవరి జీవితాలు వారివి. మీరు ఇప్పుడిప్పుడే పేకమేడలు కట్టడం ప్రారంభించి ఉండొచ్చు. అవి నేను చిన్నతనం నుంచి నా భర్త నన్ను పెళ్లి చూపులలో చూసేటంతవరకు కట్టాను. వివాహం అయిన తర్వాత తెలిసింది. జీవితం మన ఊహల మీద ఆధారపడదని, అది అనేక ఒడుదుడుకులకు లోనై చివరికి ఎలా మారుతుందో దానికే తెలియదని. ఏదో దెబ్బతిన్న ఆవేదనతో మాట్లాడుతున్నా ననుకోకండి. మీరు కాస్త నిదానంగా ఆలోచిస్తే ఆ విషయాలన్నీ అర్థంకావడం ఏమంత కష్టం కాదు. మీరన్నట్టు దేహానికి మనసుకి సంబంధం లేదని ఎందరో చెప్పారు. నాకంటే ఎన్నో రెట్లు మంచి మనసున్నవారిని మీరు చూసుంటారు. కాకపోతే వారి దేహం సౌందర్యంతో భాసించకపోయి ఉండవచ్చు. మరి వారిలో ఏ ఒక్కరినీ మీరెందుకు ఇష్టపడలేకపోయారు. మాటల్లో ఎన్నో రకాల భావాల్ని వ్యక్తీకరించవచ్చు. మనస్సుకి దేహానికి సంబంధం లేదని అవి వేరు వేరని ఎన్నోవిధాల గంటల తరబడి మాట్లాడుకోవచ్చు. అంతమాత్రం చేత దేహమనే చిన్న గూటిలో బంధించబడిన మనస్సు ఆ గూడు తనది కాదని ఎలా బ్రతుకగలదు? అది కలిగించే ఒత్తిడిని నాకు సంబంధం లేకుండా జరుగుతున్నవని ఎలా చెప్పగలధు? బహుశా ఇప్పటికే మీరు జీవితాన్ని చాలా చదివివుంటారనుకుంటాను. అందులో ఎదుటి మనిషిని అర్థం చేసుకోవడం కూడా ఇమిడి ఉంటుందని అనుకుంటాను. అలాగైతే తప్పనిసరిగా మీకు నేను అర్థం అవుతాను. మనం ప్రేమించడానికి ప్రతిగా ఎదుటివారు ప్రేమించ నవసరం లేదు. అలా మనం కోరుకున్న పక్షంలో ప్రేమించడమనేదే ఉండదు. ఈ ఆశ్రమాన్నే తీసుకోండి. ఇక్కడ ఎందరో అభాగ్యులు వారిని ప్రేమించడానికి భర్తోభార్యో భవిష్యత్తులో లభిస్తారంటారా? మీరన్నట్టు వారి మనస్సు ఎంతో ప్రేమ జనితమైనది. అయితే తప్పనిసరిగా వారికి భవిష్యత్తులో మంచి ప్రేమికుడో, ప్రేయసో లభించాలి. అది నిజమో కాదో తేల్చుకోవడానికి మనం ఎంతో కాలం ఎదురుచూడాల్సిన పని లేదు. ఇదే ఆశ్రమంలో పెరిగి పెద్దయినవారు, తిరిగి ఈ ఆశ్రమంలోనన్నా పనిచేయడం లేకపోతే ఎక్కడన్నా చిన్నా చితకా పనులు చేసుకుంటూ ఒంటరిగా బ్రతకుతుండటం కళ్లకి కట్టినట్టు ఎదురుగా కన్పిస్తున్నది. కాదనగలరా. అందుకనండ శేఖరంగారు. నిజమైన ప్రేమంటే ఏమిటో నాకు ఈ ఆశ్రమంలోకి వచ్చిన తర్వాతనే తెలిసింది. ఈ ప్రేమ తెలియని నా గత జీవితం ఎప్పుడూ ఒంటరితనంతో దుఃఖిస్తూ ఉండేది. ఇప్పుడు ఆ ఒంటరితనం లేదు. అంతకన్నా దిగులు లేదు. అందుకే మీకు స్పష్టంగా తెలియజేస్తున్నాను. కాబట్టి మీరు ఎంతో ప్రేమగా నాకందించాలనుకున్న దాస్యాన్ని, బానిసత్వాన్ని తిరిగి మీకే అప్పజెబుతున్నాను. అంతేకాదు మీరు మన మధ్యనున్న సంబంధాన్ని జీవించే మనుష్యుల మధ్య నున్న మానవతా సంబంధంగా గుర్తించగలిగితే బాగుంటుందని భావిస్తున్నాను" అని చెప్పి అక్కడనుంచి వెనుదిరిగి చూడకుండా లోపలికి వెళ్లిపోయింది సౌగంధి. అప్పుడు శేఖరం ఎంతో ఉన్నతంగా కన్పిస్తున్న సౌగంధిని చూస్తూ తన జీవిత పయనాన్ని తెలుసుకోవడానికి ఆశ్రమాన్ని విడిచి వెళ్లిపోయాడు.

❋



## పరివర్తన

"నేను ఆపదలో వున్న అమ్మాయిల్ని ఆదుకున్నానేగాని ఎవరికీ ఏ విధమయిన ఆపదల్ని కొని తీసుకురాలేదు. అయితే ఏ హీరోయిన్‌లనైతే నేను ఆదరించానో అదే హీరోయిన్‌లు నామీద కత్తి కట్టారు. సంతోషం, అయితే నన్ను నేను కంట్రోల్ చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. అందుకే మెడిటేషన్ అలవాటు చేసుకున్నాను. ధ్యానం... కాలం చేసిన గాయల్ని మాన్పుతుంది కదా!" అంటున్నాడు గోవిందా.

(చేతులు కాలాక ఆకులు పట్టుకు విడిస్తే ఏం లాభం?)